RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 మంగళవారం 13 ఆగస్టు 2024

Digital Edition

## హ్యుందాయ్ కొత్త మెగా టెస్టింగ్ సెంటర్

### ఇంజనీరింగ్ సెంటర్ విస్తరణకూ పెట్టుబడులు.. పెరగనున్న ఉద్యోగ అవకాశాలు



**మన సాక్షి గొంతుక డెస్క్**

ప్రపంచ ప్రఖ్యాత హ్యుందాయ్ మోటార్స్ సంస్థ తన సరికొత్త మెగా టెస్టింగ్ సెంటర్ ను తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. భారీ ఎత్తున ఏర్పాటు కానున్న మెగా టెస్టింగ్ సెంటర్‌లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సౌకర్యం( ఇవి తో సహా) ఉంటుంది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం హ్యుందాయ్ మోటార్స్ ప్రతినిధులతో ఈ మేరకు చర్చలు జరిపింది.హ్యుందాయ్ మోటార్స్ అనుబంధ హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలంగాణలో మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు కానుంది. అలాగే హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఇంజినీరింగ్ కేంద్రాన్ని ఆధునీకరించి, విస్తరించడానికి కూడా పెట్టుబడులు పెట్టనున్నట్లు హ్యుందాయ్ మోటార్స్ తెలిపింది. తెలంగాణలో ఇప్పటికే ఉన్న ఇంజనీరింగ్ సెంటర్ విస్తరణతోపాటు కొత్తగా మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ఆసియా పసిఫిక్ ప్రాంతంలో తమ వ్యాపార విస్తరణకు ఎంతో కీలకమని హ్యుందాయ్ మోటార్స్ ప్రతినిధులు తెలిపారు. ఇలాంటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హ్యుందాయ్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రపంచ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమైన వాతావరణం, ప్రభుత్వం విధానాలు తెలంగాణలో ఉన్నాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హ్యుందాయ్ మోటార్స్ సంస్థ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో సీఎంతోపాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నతాధికారులు కూడా ఉన్నారు. తెలంగాణలో హ్యుందాయ్ మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు ద్వారా అనుబంధ సంస్థలు కూడా రానున్నాయి. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో కొరియా పెట్టుబడులు



**మన సాక్షి గొంతుక డెస్క్**

వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి వ్యక్తం చేశాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో ఈమేరకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. ఈక్రమంలోనే కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతోపాటు ప్రపంచ స్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.యంగాన్ కార్పొరేషన్ చైర్మన్ కియాక్ సంగ్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ , ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సొయంగ్ జూ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఉన్నతాధికారులు కూడా సమావేశంలో ఉన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు రైల్వే మంత్రి గుడ్ న్యూస్




**మన సాక్షి గొంతుక డెస్క్**

తెలుగు రాష్ట్రాలకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ గుడ్ న్యూస్ చెప్పారు. పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి వరంగల్ మధ్య రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా మల్కన్‌గిరి-పాండురంగాపురం మధ్య కొత్త రైల్వే మార్గం నిర్మించనున్నట్టు వెల్లడించారు. అసన్‌సోల్ %-% వరంగల్ మార్గం 1,316 కిలోమీటర్ల పొడవుంటుందని తెలిపారు. ఈ కారిడార్‌లో భాగంగా జునాగఢ్ నుంచి నవరంగ్‌పుర్ వరకూ ఒకటి, మల్కన్‌గిరి నుంచి పాండురంగాపురం వరకూ ఇంకొకటి చొప్పున రెండు మార్గాలకు శుక్రవారం కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసిందని వెల్లడించారు. ఈ మేరకు తన కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్మహించారు. ఈ ప్రాజెక్టులను డబుల్ లైన్లుగా నిర్మిస్తున్నామని, అంచనా వ్యయం రూ. 7,382 కోట్లని మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఇందులో చాలా సొరంగ మార్గాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, ఒడిశా రాష్ట్రాల్లోని బొగ్గు గనుల నుంచి రైల్వే మార్గాలను అనుసంధానం చేయడమే ఈ ప్రాజెక్టుల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా తెలంగాణలో 19.77 కిలోమీటర్లు, ఏపీలో 85.5 కిలోమీటర్ల మేర ట్రాక్ నిర్మించనున్నట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టులతో తూర్పుగోదావరి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు కింద ఏపీలో వంతెన నిర్మాణం చేపడతామని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా తూర్పు తీరంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడినప్పుడు ఈ ప్రాజెక్టులు ప్రత్యామ్నాయ రైల్వే మార్గాలుగా అక్కరకు వస్తాయన్నారు. వీటితో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. త్వరలో ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఐదేళ్లల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు. ఇక విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు అంశంలో పురోగతి ఉందని కూడా మంత్రి పేర్కొన్నారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబుతో మాట్లాడానని, త్వరలో భూమి కేటాయింపులు ఉంటాయని చెప్పారు.

## అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవానికి ముహూర్తం ఫిక్స్

**మన సాక్షి గొంతుక డెస్క్**




ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. రోజున వంద అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కృష్ణా జిల్లాలోని ఉయ్యూరులో సాయంత్రం 6.30 గంటలకు అన్న క్యాంటీన్ ప్రారంభించనున్నారు. మరుసటి రోజు అంటే ఆగస్ట్ 16వ తేదీన మిగతా 99 క్యాంటీన్లను మంత్రులు ప్రారంభించనున్నారు. మొత్తం 33 మున్సిపాలిటీలలో వంద అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. అన్న క్యాంటీన్ల నిర్వహణను హరే రామ హరే కృష్ణ సంస్థ చూడనుంది.కేవలం ఐదు రూపాయలకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి పూట భోజనాన్ని అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అందించనున్నారు. అయితే 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో ఈ అన్న క్యాంటీన్లను తీసుకువచ్చారు. నిరుపేదలకు తక్కువ ధరకే మూడు పూటల భోజనం పెట్టాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ గెలిచి అధికారంలోకి రావటంతో.. ఈ అన్న క్యాంటీన్లు మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే తిరిగి అన్న క్యాంటీన్లు తెరుస్తామని చంద్రబాబు 2024 ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రకటించారు. గెలిచి అధికారంలోకి రాగానే.. అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై సంతకం కూడా చేశారు. ఆ తర్వాత మంత్రివర్గ ఆమోదం కూడా పొందడంతో అన్న క్యాంటీన్లు తిరిగి తెరుచుకుంటున్నాయి.

## ఏపీలో ఫ్రీ బస్ చంద్రబాబు కీలక మీటింగ్.

**మన సాక్షి గొంతుక డెస్క్**




ఓవైపు ఆర్థిక భారం, మరోవైపు బ్రాండ్ ఏపీ దెబ్బతినకుండా చర్యలు, ఇంకోవైపు సంక్షేమ పథకాలు అన్నింటిని సమన్వయంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో ఉన్నారు సీఎం చంద్రబాబు. హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే ప్రయత్నాల్లో ఉన్న కూటమి సర్కార్, తాజాగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ హామీపై ఫోకస్ చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళలందరికీ ఉచితంగా అవకాశం ఇవ్వబోతున్నారు. దీనిపై సీఎం చంద్రబాబు సోమవారం మధ్యాహ్నం సమీక్ష నిర్వహించబోతున్నారు. కర్నాటక రాష్ట్రంలో ఫ్రీబస్ తో ఆర్టీసీ ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఫ్రీ బస్ అమలవుతున్న తీరుపై రవాణా శాఖ అధికారులు ఇప్పటికే నివేదికలు సిద్ధం చేశారు. తెలంగాణలో అమలవుతున్న ఫ్రీ బస్ పై సీఎం చంద్రబాబు ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన మీటింగ్ లో వాకబు చేశారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫ్రీ బస్ పై రివ్యూ తర్వాత కీలక ప్రకటన చేయబోతున్నారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు ప్రయాణిస్తున్న వారు ఎందరు? ఫ్రీ బస్ పెడితే సర్కార్ పై పడే భారం ఎంత? ఆర్టీసీని కాపాడుకుంటూ పథకం అమలు కావాలంటే ప్రతి నెల ఎంత ఖర్చు రావొచ్చు వంటి అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే ఆగస్టు 15 నుండి అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది సర్కార్. ఫ్రీ బస్ పథకాన్ని కూడా అదే రోజు నుండి ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణలో అమలవుతున్న మార్గదర్శకాల్లోనే స్వల్ప మార్పులు చేర్పులతో పథకం ప్రారంభం అయ్యే అవకాశం కనిపిస్తోంది.ఖ

## ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ శాఖ ఏఈ

**మన సాక్షి గొంతుక డెస్క్**

ఇరిగేషన్ శాఖలో ఏఈగా పనిచేస్తున్న గుగులోతు గోపాల్ రూ.6 వేల లంచం తీసుకొంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. హనుమకొండ నక్కలగుట్టలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతంలో రూ.6 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఇవాళ పట్టుబడ్డారు. పాలకుర్తి మండలంలో చేసిన పనుల బిల్లుల చెల్లింపునకు రూ.10వేలు డిమాండ్ చేయడంతో సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు.అధికారులు అందించిన వివరాల ప్రకారం.. పాలకుర్తి మండలం గుడికుంట తండా గ్రామ మాజీ ఎంపీటీసీ భానోత్ యాకుబ్ గతంలో కొన్ని పనులు చేశారు. సదరు బిల్లుల చెల్లింపుల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. కానీ కుంటిసాకులు చెబుతూ అనవసర కాలయాపన చేస్తున్నారు. దాంతో వర్క్ కాంట్రాక్టర్ విషయమేమిటంటూ ఇరిగేషన్ ఏఈ గుగులోతు గోపాల్ ను అడిగారు. పెండింగ్ బిల్లు చెల్లింపునకు రూ.10వేలు ఇవ్వాలని బేరసారాలు ఆడారు. చేసిన పనికి పెట్టిన పెట్టుబడులకే మిత్తి కూడా గిట్టుబాటు కావడం లేదని చింతిస్తుంటే, బిల్లు క్లియర్ కోసం రూ.10వేలు డిమాండ్ చేయడంతో గుడికుంట తండా మాజీ ఎంపీటీసీ భానోత్ యాకుబ్ విసిగి వేసారి పోయి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## పల్లె దవాఖాన నీ సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా**







డాక్టర్ ఎస్ ఆర్ నగర్ డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో వున్న పల్లె దవాఖాన నీ డి ఎం హెచ్ ఓ రఘు నాథ్ స్వామి తో కలిసి సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తమ సమస్యలను ఆశా వర్కర్లు తెలియజేయడం జరిగింది.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో విజయ రాణి , డాక్టర్ రమాదేవి ఏ ఎస్ రావు నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ డాక్టర్ రెడ్డి ,కాప్రా డివిజన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బేతాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మా భూములకు పట్టాలి ఇప్పించండి.

# ధరణి చైర్మన్ కోదండ రెడ్డికి విన్నపం,

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**




రాష్ట్రంలో భూ సమస్యలు ఉండకూడదని దానికి గానూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ధరణి కమిటీని నియమించారని కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు, ధరణి కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన రైతుల భూసమస్యలు సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని మర్మాముల శివారులో బంజేరు గ్రామాన్ని సందర్శించి ఆ సమస్యలను తెలుసుకోవడానికి గ్రామానికి వచ్చారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ బండనాగారం, బంజేరు గ్రామాల రైతులు దాదాపు 30 మందికి 45 ఎకరాల మేర భూమికి పట్టేదారు పాసుపుస్తకాలు అందలేదన్నారు,ఈ గ్రామంలో ఓ వ్యక్తి ఆ భూమిని మొత్తం పట్టా చేసుకొని ఈ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. భూమి పట్టా లేక ఆ రైతులకు రైతు భరోసా, రైతు భీమా వర్తించడం లేదని బ్యాంకులలో పంటల రుణాలను



తీసుకోవడానికి కూడా ఈ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్వరలోనే ఆర్ఆర్-2024 చట్టలను తీసుకురాబోతున్నామని అప్పుడు ఈ రైతులు దరఖాస్తు చేసుకొని పట్టాలను పొందవచ్చునని అన్నారు. అనంతరం మద్దూరు తాసిల్దార్ తో మాట్లాడి ఈ గ్రామ రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు, ఈ విషయాన్ని రెవెన్యూ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావుతో మాట్లాడి అవసరమైతే సీఎం దృష్టికి కూడా తీసుకుపోతానని అన్నారు. ఈ ప్రాంత రైతులకు ఏ భూ సమస్యలు ఉన్నా సంప్రదించాలని అవసరమైతే ధరణిలో మార్పులు చేర్పులు చేయడానికి సలహాలను కూడా ఇవ్వాలని తెలిపారు. వీరి వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి. రైతులు జంగిలి స్వామి, జంగిలి యాదగిరి అంజనేయులు, తిరుపతి, ఉప్పలయ్య గుడిసె యాదగిరి, సత్తయ్య, కృష్ణ, చిగుళ్ల శ్రీనివాస్, బండారు సత్తయ్య, రా సూరి చంద్రయ్య, రాసూరు ఉపేందర్, రా సూరి బిరయ్య, మిసా సిద్ధి లింగం, మీస సత్యనారాయణ, ఇండ్ల చంద్రమౌళి,పలువురు ఉన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట ఇటీవల పోచన్నపేట గ్రామంలో గోరంత మల్లేశం అనారోగ్యం తో చనిపోవడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం గా 5000 రూపాయలు, పోతుల రాములు యాదవ్ అందజేశారు అనంతరం వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో, కోక్కలకొండ బాబు, బుడిగె రామచంద్రం, కాన్రాజు బిక్షపతి,నర్మెట బాలరాజు, నరసింగ ఎల్లేష్, కోక్కలకొండ లింగం, తదితరులు, పాల్గొన్నారు.

## కల్వర్ట్ బురదతో నిండి ప్రయాణికులకు ఇబ్బంది

**మన సాక్షి గొంతుక, ఆగస్టు 12. (చెన్నూర్)**



భీమారం మండలంలోని ఆరెపల్లి గ్రామ పోచమ్మ చెట్టు దగ్గర కల్వర్ట్ నిర్మాణానికి గతంలో నిధులు మంజూరు చేసిన తాత్కాలికంగా రెండు మూడు పైపులు వేసి ఆపైన మట్టి వేసి తారు రోడ్ పోసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడు.

అది కాస్త కుంగి వాహనాలు, ప్రయాణికులు వెళ్లలేని దుస్థితి అటుగా వెళ్లాలంటే పలు గ్రామాలకు ఆటో లు మాత్రమే దిక్కు ఈ కల్వర్ట్ కుంగి బురదమయం కావడంతో,ఆటో లో ప్రయాణిస్తున్న వాళ్ళు దిగేసి వాహనాన్ని నెట్టాల్సిన పరిస్థితి. అయితే ఈ విషయం మండల కాంగ్రెస్ నాయకులు మంతెన. సమ్మయ్య స్థానిక ఇంచార్జి ఎంపీడీఓ సత్యనారాయణ గౌడ్ కి చరవాణి లో తెలియజేసి అలాగే పంచాయతీ రాజ్ అధికారులతో మాట్లాడగా కల్వర్ట్ ను పరిశీలించి మరమత్తులు చేయించి వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బురదమయమైన కల్వర్ట్ ను ఎంపీడీఓ సందర్శించి పరిశీలించడం జరిగింది.

## శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో భక్తుల సందడి.....

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:**

రఘునాథపల్లి మండల కేంద్రంలో గల శ్రీ మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రావణమాసం రెండవ సోమవారం భక్తులతో కిటకిటలాడింది.శ్రావణమాసం పురస్కరించుకొని మహిళలు భక్తులు తెల్లవారుజామున ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు,అర్చన,నైవేద్యాలు సమర్పించారు ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు భక్తులు కుటుంబ సభ్యులతో తరలిరావడంతో ఆలయంలో సందడే సందడి నెలకొంది.శివుడికి ఇష్టమైన రోజు సోమవారం కావడం విశేషం.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా రేణుక దంపతులు,లాగిశెట్టి లింగయ్య,ఆకుల జ్యోతి,కొన్నే రమ, గందే మంజుల,జానకి తదితరులు పాల్గొన్నారు.



# జేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా తిరంగ ర్యాలీ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**




స్థానిక జనగామ పట్టణ కేంద్రంలో బీజేవైఎం జనగామ జిల్లా అధ్యక్షుడు జంగా రాజవేంకట నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి,రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాలమేరకు సోమవారంహర్ ఘర్ తిరంగయాత్ర నిర్వహించారు.హర్ ఘర్ తిరంగ కార్యక్రమ పిలుపులో భాగంగా రైల్వేస్టేషన్ నుండి ఆర్టీసీ చౌరస్తా వరకు ఘనంగా తిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి హాజరయ్యారు.ఈయొక్క ర్యాలీలో పార్టీ నాయకులు,విద్యార్థిని విద్యార్థులు,యువతి యువకులు జాతీయ జెండా చేతబట్టి దారి పొడుగునా భారత్ మాత కీ జై నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దశమంత్ రెడ్డి మాట్లాడుతూ భారతీయులు దేశ వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామంటే ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల తాగ్యాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.భారత దేశ జాతి ఐక్యత,సమగ్రత పట్ల నిబద్ధతతో గత కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలు, యువత,విద్యార్థులతో పాటు పార్టీ కార్యకర్తలు దేశవ్యాప్తంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా హర్ ఘర్ తిరంగ - తిరంగ ర్యాలీలను ఉత్సాహంగా జరుపుకుంటున్నారని తెలుపుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై ఆత్మ గౌరవంతో త్రివర్ణ పతకాన్ని ఎగరావేయాలని అన్నారు.దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు ఆగష్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పల్లె నుండి పట్నం వరకు సంబురాలతో నిర్వహించుకోవాలని తెలిపారు.ఇంటిపై జాతీయ పతాకం ఎగరవేసిన తరువాత సెల్ఫీ తీసుకొని సామజిక మధ్యామాలల్లో పంచుకొవాలని అదేవిదంగా స్వాతంత్ర్యం కోసం పోరాడి వీర మరణం పొంది భారత మాత ఒడిలో నిద్దురపోతున్న అమరవీరుల యొక్క విగ్రహాలను మరియు వాటి పరిసరాలను శుభ్రపరిచి,పుష్పగుచ్చలు ఉంచి పుష్పాంజలి గటించడంతో పాటి విద్యార్థులు మరియు యువత సెమినార్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.కార్యక్రమంలో నాయకులు శివరాజ్ యాదవ్,కొంతం శ్రీనివాస్, హరిచంద్ర గుప్తా,లేగ రామ్మోహన్, కీర్తి వెంకటేష్ పాల్గొన్నారు.




బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగిన మారణకాండను నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులను కాపాడాలంటూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం జనగామ పట్టణం బందుకు పిలుపునిచ్చారు.పట్టణంలోని హిందువులు,వ్యాపార వర్తకులు,యువతీ యువకులు శాంతియుత ర్యాలీలో పాల్గొనాలన్నారు.వ్యాపారస్తులు వారి వ్యాపార సముదాయాలు మూసివేసి పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొనాలని హిందూ ఐక్యవేదిక జనగామ సభ్యులు పిలుపునిచ్చారు.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

హర్ ఘర్ తిరంగా కార్యక్రమం సందర్భంగా %దీజీవీ% ఆధ్వర్యంలో రేపు అనగా 13-8-2024 న ఉదయం 9:30నిమిషాలకు తిరంగా యాత్ర కార్యక్రమం ఉంటుంది, కావున కార్యకర్తలు యువకులు, విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనవి. గమనిక ప్రారంభం స్థలం ఉదయం 9:30 గంటలకు సలార్ జింగ్ మ్యూజియం (పిస్తా హౌస్)ముగింపు చార్మినార్ వద్ద సామూహిక జాతీయ గీతంతో ముగింపు. సదా భారత మాత సేవలో సెవెళ్ళ మహేందర్ %దీయఎఎ% రాష్ట్ర అధ్యక్షులు



# కెసిఆర్ కు పేరు వస్తుందని నీళ్లు ఆపారు

**మనసాక్షి గొంతుక**
**బచ్చన్నపేట మండలం**



జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీ నిధి ఫంక్షన్ హాల్ నందుసీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరు ఐన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మండలము లోని 65 మంది లబ్ధిదారులకు అందించారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం లోని పేద ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా కానీ ప్రభుత్వ దావకానికి వెళితే సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు ఇప్పిస్తానని అలాగే నీలిమ హాస్పిటల్ కి వెళితే పూర్తి ఉచితంగా వైద్యం చేస్తారని,అలాగే ఏ ఆరోగ్య సమస్యలు వచ్చిన మన యొక్క ఆఫీస్ కి కాంటాక్ట్ అవుతే మీ సమస్యలను పరిష్కరిస్తామని, నేను మీకు అందుబాటులో ఉంటా అని చెప్పినా అదే మాటకి కట్టుబడి ఈ తొమ్మిది నెలల నుండి జనగామ జిల్లా కేంద్రంలోనే ఉంటున్నాను అన్నారు. ఇవాళ వర్షాలు సరిగ్గా పడనందున చెరువులు కుంటలు ఇంకా కూడా నిండని పరిస్థితి ఉంది గోదావరిలో నీళ్లు ఉన్నప్పటికీ కూడా ఎత్తిపోయడానికి మోటార్ లో ఉన్న చెరువు నింపడానికి కాలువలు ఉన్న ఈ ప్రభుత్వం వెనుకడుగు వేస్తుంది. బచ్చన్నపేట ఎత్తైన ప్రాంతంలో ఉంది దీనికోసం సాగునీరుకు నీరు ఇవ్వాలని చెప్పి అసెంబ్లీలో గట్టిగా కొట్లాడిన, చాలామంది రైతులు ఇప్పటికీ కూడా వరి నాట్లు పూర్తిగా వేయలేదని దీనిని దృష్టిలో ఉంచుకొని వెంటనే దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలకు నీరు అందించాలని , ప్రభుత్వం కక్షపూరితంగా వివరించకూడదు ప్రజలను దృష్టిలో ఉంచుకొని పనులు చేయాలని, అన్నారు కెసిఆర్ కాలేశ్వరం కట్టించాడని, కాలువలు తీసుకొచ్చాడని వీటి ద్వారా నీరు ఇస్తే కేసీఆర్ కి పేరు వస్తుందని ఒక కక్షపూరితంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ఈ విధంగా చేస్తే రైతులు నష్టపోతున్నారు ఇప్పటికి కూడా రైతులకు రైతుబంధు రాలేదు,రైతు రుణమాఫీ గాని రైతు బంధు గాని గతంలో అందరికీ ఇచ్చాం, ఇప్పుడు కూడా అందరికీ ఇవ్వాలని మేము కొట్లాడుతున్నాం ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు, ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, కృష్ణంరాజు ,కనకయ్య గౌడ్, వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకటరెడ్డి, షబ్బీర్ , నరేందర్, యాకం రెడ్డి ,శివకుమార్ గౌడ్ , సోషల్ మీడియా కన్వీనర్ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అపర భగీరధుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

## గొప్పలు చెప్పుకోవడం తప్ప ఎమ్మెల్యే పల్లా చేసింది ఏమీ లేదు

## బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

**మనసాక్షి గొంతుక**
**బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి భావితరాల రైతుల సంక్షేమం కోరి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడి తన సొంత డబ్బులతో ఎస్టమేంట్ తీపించి ఎత్తయిన ప్రాంతమైన జనగామ, చేర్యాల నియోజకవర్గాల బీడు భూములకు నీరును అందించడానికి కాలువలు తీయించిన అపర భగీరధుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. వర్షాలు పడక చెరువులు కుంటలు నిండకపోవడంతో రైతన్నల మేలుకోరి సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి, మంత్రులతో సంప్రదించి, దేవాదుల ప్రాజెక్టుల ఇరిగేషన్ ఎస్ఇ, ఏఈ లతో మాట్లాడి ఇప్పుడు నీళ్లు రావడానికి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు . ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తపస్ పల్లి నుండి సిద్దిపేటకు వెళ్తున్న నీళ్లు వెళ్లకుండా ఆపాలని అన్నారు. లేనిచో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించారు. జీవో ప్రకారం తపస్పల్లి ప్రాజెక్టు నుండి జనగామ ,చేర్యాల ప్రాంతాలకు మాత్రమే నీటిని వాడుకోవాలని అప్పటి జీవో ఉండగా మాజీ మంత్రి హరీష్ రావు నీటిని తీసుకువెళ్లి, దానికి సహకరించిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి రైతులకు నీరు అందకుండా చేశారని, ఇప్పటి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కూడా అదే విధంగా వారి బాటలో నడుస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం జనగామ నియోజకవర్గం అభివృద్ధి కోసం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పనిచేస్తుంటే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అంతా నేనే చేసినని గ్రామాలలో చెప్పుకొని తిరుగుతున్నారని అన్నారు. ఎవరు టిఆర్ఎస్ పార్టీని ,టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను నమ్మే పరిస్థితి లేదని తెలియజేశారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాపేట రవీందర్ రెడ్డి, జంగిటి విద్యనాథ్, , అల్వాల ఎల్లయ్య ,జ్యోతి భాస్కర్, ఆకి రెడ్డి శ్రీధర్, ఎద్దు హరీష్ ,తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఫ్రీ బస్సు పాస్ లు అందించిన జంగిటివిద్యనాథ్

**మన సాక్షి గొంతుక**
**బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండలంలో నిరుపేద ప్రజల ను ఆదుకుంటూ, ఆర్థిక సహాయాలు అందిస్తున్న సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ విద్యార్థులకు ఫ్రీ బస్సు పాసులు అందించి అండగా నిలిచారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లోని పలు గ్రామాల నుండి వారి పాఠశాలలకు బస్సులో వెళ్లే నిరుపేద కుటుంబానికి చెందిన బాలురు సుమారుగా 200 మందికి స్వంత డబ్బులతో ఫ్రీ బస్ పాస్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్ అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జంగిటి జంగిటివిద్యనాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, మాసాపేట రవీందర్ రెడ్డి ,బాలకిషన్ గౌడ్ ,అల్వాల ఎల్లయ్య ,దిడిగా రమేష్, ఎద్దు హరీష్ ,నిమ్మ కరుణాకర్ రెడ్డి, మేకల ఉపేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరిని కలిసిన నిడిగొండ శ్రీనివాస్

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**




జనగామ జిల్లా కేంద్రంలో పార్టీ ఆఫీసు వద్ద జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డిని కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ కలిసి తిరుపతి వెంకటేశ్వర చిత్రపటాన్ని, లడ్డు ప్రసాదం వారికి అందించారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి పాల్గొన్నారు.